వ్యాకరణచంద్రిక

ఆఱవ ఫాఠము

[శ్రీ ఆర్గసైజుడు సెకండరీ స్కూలు కోర్సు సిలబసు ననుసరించి]

విద్వాన్ అయ్యల సోమయాజుల నరసింహశర్మ,

సీనియరు తెలుగు పండితులు, మహారాజా కాలేజీ హైస్కూలు,

విజయనగరం

ప్రకాశకులు

వేంకట్రామ అండ్ కో.,

విజయవాడ – మద్రాసు

1950

కాపీరైటు రిజిష్టర్డు]

[వెల రు 0-12-0

విషయసూచిక

1.	వర్ణపరిచ్ఛేదము – సింహావలోకనము	1
2.	క్రియలు	4
3.	కృత్తద్ధితాంతములు	16
4.	సమాసములు – సింహావలోకనము	26
5.	సంధులు	29
6.	విభక్తి ప్రత్యయములు	36
7.	రచన	43
8.	అలంకారములు	49
9.	ఛందస్సు	50
10.	ప్రకృతి వికృతులు	53
11.	నానార్థములు	56
12	వ్యుత్పత్త్యర్థములు	58

Victoria Kanarese College Library Acc No bad-500044

శ్రీ

వ్యాకరణ చంద్రిక

ఆరవ ఘారము

వర్ణపరిచ్ఛేదము - సింహావలోకనము

సంస్కృతమునకు వర్ణము లేఁబది.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ అం అఃక ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ య ర ల వ శ ష స హ (ళ)

తెలుఁగునకు వర్ణములు ముప్పదియొకటి.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అఁ అం.

క గ చ జ ట డ ణ త ద న ప బ మ య ర ల వ స హ ళ.

అచ్చు తెనుఁగున మాత్ర ముండి సంస్కృతమున లేని యక్షరములు :

ఎ ఒ చ జ అఁ

సంస్కృతముననుండి తెనుఁగున లేని యక్షరములు.

ఋ ౠ ఌ ౡ అః

ఖ ఘ ఛ ఝ ఞ ఠ ఢ ఫ భ థ ధ శ ష లు.

వ్యాకరణ చంద్రిక – ఆరవ భాగము

పరుషములు, సరళములు, స్థిరములు :

క చ ట త వ పరుషములు.
గ జ డ ద బ సరళములు
హల్లులందు మిగిలినవి స్థిరములు.

వర్ణోత్పత్తి సాధనములు :

అ ఆ క ఖ గ ఘ ఙ హ విసర్గము, కంఠ్యములు.
ఇ ఈ చ ఛ జ ఝ ఞ య శ ఱ, తాలవ్యములు.
ఋ ౠ ట ఠ డ ఢ ణ ష, మూర్ధన్యములు.
ఌ ౡ త థ ద ధ న, దంత్యములు (చ ఱ)
ఉ ఊ ప ఫ బ భ మ, ఓష్ఠ్యములు.
ఎ ఏ ఐ, కంఠతాలవ్యములు.
ఒ ఓ ఔ, కంఠోష్ఠ్యము.
వ దంతోష్ఠ్యము.
ఞ, మ, ఱ, ణ న, ఙ, ం. నాసిక్యములు.

వర్ణములం దెలుపునపుడు కకారము తకారము అని కార అను ప్రత్యయము చేర్చి వాడుదుము.

కు రే ఫ మందురు.

య ర ల వ అంతస్థములు.
శ ష స హ ఊష్మములు.

హల్లులకు ప్రాణులు, వ్యంజనములు అనియు, అచ్చులకు స్వరములు, ప్రాణము లనియు పేర్లు.

పొట్టియచ్చునకు కుఱుచ, హ్రస్వము నందురు.
పొడుగచ్చులకు నిడుద, దీర్ఘము నందురు.
అ ఇ ఉ ఋ ఌ ఎ ఒ, ఈ ఏడును కుఱుచలు.
మిగిలిన యచ్చులు నిడుదలు.
య కార మచ్చ తెనుగుపదముల మొదట నుండదు.

ఙ, ఞ, ణ, ళ, వు, వ్రా, ఌ, ఱో, ఇని మొదటగల పదంబులు ఆంధ్రభాషయందు లేవు
ఓష్ఠ్య ఓష్ఠ్య పదములు తెనుంబులు రెండుగలవు

అచ్చు తెనుగునందు ఇ, ఈ ఎ ఏ లతో గూడిన చ, జ లు తాలవ్యయములు. మిగిలిన యచ్చులతోగూడిన చ, జ లు దంత్యంబులు. ఈ దంత్య తాలవ్య చ జ లు సవర్ణంబులు.

వర్గములు, వర్గయుక్తాలు :

క ఖ గ ఘ ఙ	కవర్గము
చ ఛ జ ఝ ఞ	చవర్గము
ట ఠ డ ఢ ణ	టవర్గము
త థ ద ధ న	తవర్గము
ప ఫ బ భ మ	పవర్గము

ఖ ఘ ఛ ఝ ర ష ఢ ధ ఫ భ వీనికి వర్గయుక్తాలని పేరు. వర్గములందలి సరియక్షరము లన్నమాట.

య ర ల వ లు ఱఘువు లు, అఱఘువు లు అని రెండు విధములు.

హరి యతడు. ఇట్టి యాగమ యకారము లఘువు తక్కినవి యు ఘువు, ఉ:—కాయ, చాయ.

విఱుగు మొదలగు శకటరేఫ మలఘువు. తక్కినది లఘువు

ఏళులు మొదలగు వానియందలి ఆదేశ ళ కారము అలఘువు. తల మొదలగు వానియందలి ల కారము లఘువు. అతడు వలికె ఇత్యాదులందలి పాదేశ వ కారము లఘువు. తక్కిన వలఘువులు,

2. క్రి య లు

సమాపకాసమాపకము :

వాక్యమున సంపూర్ణాన్వయము కల క్రియలు సమాపకములు,

రాముడు రావణుని జయించెను.

వాక్యాన్వయము పూర్ణముచేయనట్టి క్రియలు అసమాపకములు.

రాముడు సేతువును బంధించి, లంకలో ప్రవేశించెను.

ఇచ్చట "బంధించి" అసమాపక క్రియ

భూతకాలము (జరిగిన కాలముం దెలుపునది)
భవిష్యత్కాలము (జరగబోవు కాలముం దెలుపునది)
వర్తమానకాలము (జరుగుచున్న కాలముం దెలుపునది)
తద్ధర్మకాలము (కర్తయొక్క ధర్మముం దెలుపుచు త్రికాల సాధారణమగు క్రియ)

ఉత్తమపురుష (నేను అను శబ్దము నాకాక్షించు క్రియ)
మధ్యమపురుష (నీవు అను శబ్దము నాకాక్షించు క్రియ)
ప్రథమపురుష (ఈ రెండును కాక ఇతరములగు పదముల నాకాక్షించు క్రియ)

ఒక్కొక్క పురుషయందును ప్రతికాలమందును వచ్చు రూపముల కుదాహరణములు.

భూతకాలము – ప్రథమపురుష

కర్త	ఏ	బ
మహాద్వాచకము	వండు+ఎను=వండెను	వండి+రి=వండిరి
మహతీ	వండు+ఎను వండెను / నది వండినది	వండి+రి=వండిరి
అమహత్తు	వండు+ఎను వండెను / నది వండినది	వండి+నవి / నండినవి

మధ్యమపురుష

	ఏ	బ
మూడు వాచకములందును	వండి+తివి / వండితివి	వండి+తిరి= వండితిరి

ఉత్తమపురుష

	ఏ	బ
మూడు వాచకములందును	వండి+తిని / నండితిని	వండి+తిమి వండితిమి

భూతకాలమందు 'ఇ' వచ్చి వండితిమిగును
తరువాత 'ఎను' మొ వచ్చును

వర్తమానకాలము – ప్రథమపురుష

కర్త	ఏ	బ
మహత్తు	వండు+చు+ఉన్నాడు / వండుచున్నాడు	వండు+చు+ఉన్నారు / వండుచున్నారు
మహతీ వాచకము	వండు+చు+ఉన్నది / వండుచున్నది	వండు+చు+ఉన్నారు / వండుచున్నారు
అమహద్వాచకము	వండు+చు+ఉన్నది / వండుచున్నది	వండు+చు+ఉన్నవి / వండుచున్నవి

మధ్యమపురుష

	ఏ	బ
మూడు లింగంబులందును	వండు+చు+ఉన్నావు / వండుచున్నావు	వండు+చు+ఉన్నారు / వండుచున్నారు

ఉత్తమపురుష

	ఏ	బ
మూడు లింగంబులందును	వండు+చు+ఉన్నాను / వండుచున్నాను	వండు+చు+ఉన్నాము / వండుచున్నాము

వర్తమానకాలమున ధాతువు తుదిని "చున్" అను శత్రర్థక ప్రత్యయమువచ్చి "ఉన్నాడు" మొదలగునవివచ్చును.

భవిష్యత్కాలము – ప్రథమపురుష

కర్త	ఏ	బ
మహత్తు	వండన్+కలడు వండగలడు	వండన్+కలరు వండగలరు
మహతీ వాచకము	వండన్+కలదు వండగలదు	వండన్+కలరు వండగలరు
అమహద్వాచకము	వండన్+కలదు వండగలదు	వండన్+కలవు వండగలవు

మధ్యమపురుష

	ఏ	బ
మూడు లింగంబులందును	వండన్+కలవు వండగలవు	వండన్+కలరు వండగలరు

ఉత్తమపురుష

	ఏ	బ
మూడు వాచకములందును	వండన్+కలను వండగలను	వండన్+కలము వండగలము

భవిష్యత్తునం దన్నింతముపై "కలడు" మొదలగునవి వచ్చును.

తద్ధర్మకాలము – ప్రథమపురుష

	ఏ	బ
మూడు లిం	వండును | వండును పుం లిం | వండు ఎడును | వండెడును | వండు ఎడిని | వండెడిని స్త్రీ లిం	వండు+ఎదరు వండెదరు

నపుంసక లింగము కర్తయగు నపుంసకము	వండును వండెడును వండెడిని వండెడునవి

మధ్యమపురుష

కర్త	ఏ	బ
మూడు వాచకములంచును	వండు+ఎదవు వండెదవు	వండు+ఎదరు వండెదరు

ఉత్తమపురుష

	ఏ	బ
మూడు వాచకములంచును	వండు+ఎదను వండెదను	వండు+ఎదము వండెదము

ప్రేరణ ప్రార్థనాద్యర్థక ఆజ్ఞార్థకములు :

ప్రేరణక్రియలు

క్రియయంచు స్వాతంత్ర్యముచే వివక్షితమగు అర్థము కర్తయగును. కర్తయొక్క ప్రేరణచే క్రియావ్యాపారము జరిగినది ప్రేరణార్థక మగును.

జంబుకము సింహముచే వృషభమును జంపించెను.

ఇంచు జంబుక ప్రేరణచే సింహము వృషభమును చంపినది. కాన నిది ప్రేరణార్థకము చంపెను స్వార్థక్రియ. చంపించెను ప్రేరణార్థక్రియ ప్రేరణార్థమున ధాతువునకు "ఇంచు" వచ్చినది.

క్రియలు

స్వార్థము	ప్రేరణము
వండెను	వండించెను
చదివెను	చదివించెను
చూచెను	చూపించెను మొ॥

సంస్కృత ధాతువులకు "ఇంచు" చేర్చిన తెనుగు ధాతువులగును. (భూవ్వాదుల కిందు ప్రయోగంబు లేదు.)

రక్ష	రక్షించు
భక్ష	భక్షించు
పుష్	పోషించు

భూ ధాతువు మొదలగువానికి తెనుగున ప్రయోగము లేదు. ఇతర ప్రత్యాదులతో కలసిన ప్రయోగింపఁబడును.

ప్రేరణించుక్కు పరంబగునపుడు వీని చకారంబునకు షకారంబగును.

రక్షించు+ఇంచు=రక్షింపించు మొ

భక్షించు+ఇంచు=భక్షింపించు మొ

ప్రేరణంబున "ఇంచు"యే కాక "చు" "పు, కూడ నొన్నిటికి వచ్చును.

ఫగులు	పెగులుచు	
మాను	మానుచు	మానుపు
విను	వినుచు.	వినిపించు
కను	కనుపించు	(ఇచ్చట పుగాగమము వచ్చినది.)
అడఁగు	అడఁచు	అడఁగించు

ఆగు	ఆపు	ఆగించు
పాయు.	పాచు	పాపు
ఉడుగు	ఉడిగించు	ఉడుపు
చూచు	చూపించు	చూపు

రంజాదుల "ించు" పరంబగునపుడు స్వార్థంబు లోపించును.

రంజిల్లు	రంజించు

స్వార్థమున వీని "ఇంచు" నకు ఇల్లు వచ్చును.

రంజ్ + ఇంచు = రంజిల్లు

ప్రేరణేంచుకు-చిహ్న నించుకు-వచ్చును.

చదువు	చదివించు	చదివింపించు
అగు	కావించు	కావింపించు
పూడు	పూడ్చు	పూడ్పించు
నేర్చు	నేర్పు	నేర్పించు

మొదలగునవి.

కొన్ని విశేషరూపములు

ప్రే

ఆడు	ఆరుచు	ఆడించు
ఓడు	ఓరుచు	ఓడించు
కూడు	కూరుచు	కూడించు

(ఇందు ఱడ, కారమునకు వికల్పముగ శేషమువచ్చినది.)

వచ్చు	రావించు
అగు	కావించు

చెడు	చెఱుచు, చెఱుపు
పడు	పఱుచు
వెలువడు	వెలువఱుచు
ఉండు	ఉనుచు, ఉంచు
పోవు	పుచ్చు, పనుచు, పంచు, వంపు, అనుచు, అంచు, అనుపు, అంపు, పంపించు, అంపించు.
ఇచ్చు	ఇప్పించు
ఒప్పు	ఒప్పించు, (ఒప్పగించు స్వార్థము)
చినుగు	చించు, చింపు
తినుగు	తిప్పు
చొఱు	చొచ్చు, చొనుపు
నొచ్చు	నొప్పించు నొచ్చు, నొంచు, నొంపించు
తెగు	తెంచు, తెంపు
తునుగు	త్రుంచు
పెరుగు	పెనుచు, పెంచు
కేక	కేకఱించు

మొదలగు విశేషరూపంబులు ప్రయోగములంబట్టి తెలియగునది.

ప్రేరణార్థకములెల్ల సకర్మకంబులు.

ప్రార్థనాద్యర్థకములు.

ఆశీః ప్రార్థనాదులందువచ్చు ప్రత్యయముల నుదాహరింపుము?

ప్రథమ పురుష

ఏ

వండు+ఎడును=వండెడును
వండు+తను=పండుతను

బ

వండు+డు=వండుడు

మధ్యమపురుష

ఏ

వండు+ము
వండుము

బ

వండు+డు
వండుడు

ఉత్తమపురుష

ఏ

వండు+దును
వండుదును

బ

వండు+దుము
వండుదుము

ఉభయ ప్రార్థనము

వండు+దము=వండుదము

విధ్యర్థకము

ఏ

ప్ర: మ: వండు+నది=వండునది

బ

వండునది

ఆత్మనేపద పరస్మైపదములు

వాడు వంటను వండెను
వాడు వంటను వండుకొనెను.

ఈ వాక్యముల యర్థభేదమును గుర్తింపుము.

రెండవవాక్యమున వంట తనకై చేసికొనినట్లు తెలియు చున్నది. మొదటివాక్య మట్లులేదు. రెండవ వాక్యమున క్రియాఫలము కర్తను చెందినది. ఇట్టి వాత్మనేపదంబులు.

క్రియాఫలము కర్తను బొందిన యాత్మనేపదము. ఇందు ధాతువునకు ‘‘కొను’’ అనునది అవ్యయ మగును.

చదువుకొనెను, వ్రాయించుకొనెను, చదివెను, వ్రాయించెను మొ॥ ఆత్మనేపదములు.

ధాతువు	పరస్మైపదము	ఆత్మనేపదము
చేయు	చేసెను	చేసికొనెను
కొట్టు	కొట్టెను	కొట్టుకొనెను
వండు	వండితిని	వండుకొంటిని
చదువు	చదివితిని	చదువుకొంటివి మొ॥

కొన్ని విశేష ధాతురూపములు

ప్రభవ్ ప్రభవించు, అనుకరించు, విలపించు } ఉపసర్గతో కూడినవి కాన ధ్వాదులగు నివి తెను గునకు వచ్చినవి.

తారసించు తారసిల్లు
పయనించు పయనిల్లు
ఓసరించు ఓసరిల్లు
దురపించు దురపిల్లు } ఆచ్చికములకు ఇల్లు వచ్చినది (నామక్రియలు)

అణచు	అణపక	చకారము పకార
తలచు	తలపక	మైనది
విఱుచు	విఱుపక	వకారమైనది.

భావార్థకము

భావార్థంబున ట్లు, వచ్చును

వండు	వండుట
పోవు	పోవుట
చేయు	చేయుట

వ్యతిరేకభావమున మ్రి, వచ్చును

వండు	వండమి
చేయు	చేయమి
చదువు	చదువమి

క్త్వార్థక, వ్యతిరేకక్త్వార్థక, తుమున్నాద్యర్థక, చేదాద్యర్థక అనంతర్యాద్యర్థకములు.

ధాతువు,	క్త్వార్థ.	వ్యక్త్వా,	తుమున్,	చేద,	ఆనంత,	శతృ
వండు	వండి	వండక	వండన్	వండినన్	వండునన్	వండుచున్
చేయు	చేసి	చేయక	చేయన్	చేసినన్	చేయుడున్	చేయుచున్
వచ్చు	వచ్చి	రాక	రాన్	వచ్చినన్	వచ్చుడు	వచ్చుచున్
చచ్చు	చచ్చి	చాక చావక	చావన్	చచ్చినన్	చచ్చుడు	చచ్చుచున్
చొచ్చు	చొచ్చి	చొరక	చొఱన్	చొచ్చినన్	చొచ్చుడున్	చొచ్చుచున్

ఇచ్చు	ఇచ్చి	ఈక	ఈన్ మొ॥
తెచ్చు	తెచ్చి	తేక	తేన్
		తేరక	తేరన్ మొ

అగు వచ్చు చొచ్చు నూచు ఇచ్చు తెచ్చు లకు
కా రా చారు చూడు ఈ తే తేరలు వచ్చెను.

చచ్చు	చావక	చాక
నొచ్చు	నోవక	నోక

చావు నోవులు చచ్చునొచ్చులకు వచ్చినవి.

సకర్మక క్రియాపదము.

కర్తృార్థకాది భేదములచే నెనిమిది విధంబులు.

1. కర్తృార్థకము — రాముడు పారమును చదివెను
2. కర్మార్థకము — రామునిచే పారము చదువబడెను
3. ఆత్మనేపదకర్తృార్థకము — రాముడు పారమును చదువుకొనెను
4. ఆత్మనేపదకర్మార్థకము — రామునిచే పారము చదువుకొనబడెను
5. ప్రేరణకర్తృార్థకము — రామునిచే నుపాధ్యాయుడు పారమును జదివింపగలడు
6. ప్రేరణకర్మార్థకము — ఉపాధ్యాయునిచే రామునిచే పారము చదివింపబడగలదు
7. ప్రేరణాత్మనేపదకర్మార్థకము — ఉపాధ్యాయుడు రామునిచే పారమును చదివించుకొనెను

8. ప్రేరణాత్మనే పద కర్తృర్థకము } ఉపాధ్యాయునిచే రాముని చే పాఠము చదివించుకొనబడెను
అకర్మక ధాతువు కర్తృర్థకాది భేదములచే నైదు

విధంబులు

1. కర్తృర్థకము బాలుడు వచ్చెను
2. ప్రేరణము బాలుని ఉపాధ్యాయుడు రప్పించెను
ప్రేరణాత్మనే పద కర్తృర్థకము } ఉపాధ్యాయుడు బాలుని రప్పించుకొనెను.
ప్రేరణకర్మార్థకము ఉపాధ్యాయునిచే బాలుడు రప్పింపబడెను
ప్రేరణాత్మనే పద కర్మార్థకము } ఉపాధ్యాయునిచే బాలుడు రప్పించుకొనబడెను.

3. కృత్తద్ధితాంతములు

సంస్కృతము

భావార్థకము

గురువుయొక్క భావము	గురుత్వము
శిష్యునిభావము	శిష్యత్వము
స్త్రీయొక్క భావము	స్త్రైణత్వము, స్త్రైణత
దృఢమైనవాని భావము	దార్ఢ్యము, దృఢిమము
మూఢుని భావము	మూఢ్యము
సఖుని భావము	సఖ్యము

కపియొక్క భావము	కాపేయము
సేనావతి భావము	సైనాపత్యము
పురుషుని భావము	పుంస్త్వము, పౌంస్నము
మృదువగు వాని భావము	మృదిమము, మార్దవము

సాధారణముగ త్వం అనునది భావార్థమున నన్నింటికి వచ్చును.

అపత్యార్థక గోత్రార్భకములు

అదితి సంతానము	ఆదితేయులు
దితి సంతానము	దైత్యులు
వినతయొక్క కుమారుడు	వైనతేయుడు
సుమిత్రయొక్క కుమారుడు	సౌమిత్రి
హవిష్మంతుని కూతురు	హైమవతి
దశరథుని కుమారుడు	దాశరథి
విదేహుని కూతురు	వైదేహి
ద్రుపదుని కూతురు	ద్రౌపది
ద్రోణుని కుమారుడు	ద్రౌణి
ధృతరాష్ట్రుని కుమారులు	ధార్తరాష్ట్రులు
పాండురాజు కుమారులు	పాండవులు
కుంతి కుమారులు	కౌంతేయులు
రఘువంశమందు పుట్టినవారు	రాఘవులు
వశిష్ఠవంశమందు పుట్టినవారు	వాశిష్ఠులు

భృగువంశమందు పుట్టినవారు	భార్గవులు
కురువంశమందు పుట్టినవారు	కౌరవులు
మనువంశమందు పుట్టినవారు	మానవులు
ఇక్ష్వాకువంశమందు పుట్టినవారు	ఐక్ష్వాకులు

తెలుఁగు

కృత్తద్ధితాంతములు

కృత్తులు

కృత్తులకర్థము వ్యవహారమువలన నెఱుంగవలెను.

కృత్ప్రత్యయము పరంబగునపుడు వర్ణలోపాదులు వచ్చును. ఇట్టివి యుదాహరణములవలన నూహించునది.

ఎఱుఁగు	ఎఱుక
తునుఁగు	తునుక
ఱాఁగు	ఱాక
వేఁగు	వేఁక
మూఁగు	మూఁక
వచ్చు	రాక
కినియు	కినుక

ఇట్లు 'క్క' కొన్నిటికి వచ్చును. అగుచో కొన్నిటికి బిందుపూర్వకముగను నగును.

అణఁగు మొదలగువానికి 'కువ' వచ్చును.

అణఁగు	అణఁకువ
మెలఁగు	మెలఁకువ

పెఱుగు	పెఱుఁగువ
నలఁగు	నలఁకువ

వేకువ, లోకువ, పెనకువ, పొలకువ మొ॥

కలుగు మున్నగునానికి "ఇమి" వచ్చును.

కలుగు	కలిమి
ఓరుచు	ఓరిమి

పేరిమి, కూరిమి, నేరిమి, తాలిమి, మొ॥

చేయు మొ॥ త వర్ణకంబు వచ్చును.

చేయు	చేఁత
మేయు	మేఁత

నేత, వ్రాఁత, కోత, రోత, కూఁత, పోత, మూఁత, మ్రోఁత, గీత, వ్రేత, తీత, మొ॥

పాయు దీనికి త రాదేమి.

కలచు	కలఁత
మడచు	మడఁత

ఆఁడు మొదలగువానికి "ట" వచ్చును.

ఆఁడు	ఆట	వంపు	వంట
పాఁడు	పాట	ఓడు	ఒట ఓటమి
మండు	మంట		ఓటము

వడు మొదలగువానికి "టు" వచ్చును. పూర్వాక్షరము దీర్ఘమగును

వడు	వాటు
చెడు	చేటు

ఆటు, పోటు, కాటు, ఏటు, వ్రేటు, మాటు, గీటు మొదలగు ఉకారాంతములకు పరంబగునపుడు తొలియుకారమే బిగిలినది.

పిలుచు మొదలగువానికి పు వచ్చును.

పిలుచు	– పిలుపు
వలచు	వలపు

విడుపు, ఏపు, కాపు, మోపు, గెలుపు, మొదలగు పుకారాంతములకు దోపు, దాపు, వాపు, రాపు, ఏడుపు మొదలగువానికి 'త్ర' వచ్చును.

ఆవులించు	ఆవులింత
ఇగిలించు	ఇగిలింత
చిగిరించు	చిగిరింత

లెక్కింత, కొగలింత, కొక్కరింత, పలుకరింత, కలవరింత మొదలు

తిరియు మొదలగువానికి ప వర్ణకంబగు

తిరియు	తిరిపము
ముడియు	ముడిపము

ఓపు మొదలగువానికి "ణ్ణక" వచ్చును.

ఓపు	ఓపిక
కూడు	కూడిక
కోరు	కోరిక
తీరు	తీరిక

గడ ఏలు మొదలగువానికి వచ్చును.

ఏలు	ఏలుగడ
తీరు	తీరుగడ
నిలు	నిలుగడ

కడ నిలుచు మొదలగువానికి వచ్చును.

నిలుచు	నిలకడ
పోవు	పోకడ

బడి ఏలు మొదలగువాని కగు.

ఏలు	ఏలుబడి
తీరు	తీరుబడి మొ॥

దల అలుగు మొదలగువాని కగు.

అలుగు	అలుగుదల
ఒప్పు	ఒప్పుదల
పట్టు	పట్టుదల

తగ్గుదల మొ॥

"వు" పూచు మొదలగువాని కగును.

పూచు	పూవు

అప్పగించు మొదలగువానికి "న" వచ్చును

అప్పగించు	అప్పన	"న"
పడ్డించు	పడ్డన	
మన్నించు	మన్నన మొ॥	

దువ్వు	దువ్వెన	"ఎన"
కందు	కందెన	
వినుకలి		"కలి"
కనుకలి		
గెలుచు	గెలువడి	"వడి"
నడచు	నడవడి	
ఎగు	ఎగుమతి	"మతి"
దిగు	దిగుమతి	
అంకు	అంకిలి	"ఇలి"
ఒదుగు	ఒదిగిలి	
రాయు	రాయిడి రాయడి అనియు కలదు.	
పొగడు	పొగడితి, పొగడ్త	

ఇట్టివి యథాప్రయోగంబుగ నెఱుంగునది.

తద్ధితలు

భావార్థకంబున "తన" వర్ణకంబు వచ్చును.

చిన్నతనము, పెద్దతనము, దొరతనము, మొ॥

చిన్నాదులకు "ఆతిక" వచ్చును

చిన్నఆతికము, పెద్దఆతికము, రాచఆతికము

చిన్న పెద్ద, రాచ, మిండ, వెట్టి, తొత్తు } మొదలగునవి చిన్నాదులు

పేరు మొదలగుశానికి "మి" వర్ణకం బగును.

పేరు పేరిమి

కడిమి, చెలిమి, మేలిమి, వేడిమి, మొ॥

అరమరాదులకు స్వార్థమునందు "ఇక" వర్ణకంబు వచ్చును.

అరమరిక

చిఱుతాదులకు స్వార్థంబున "ఉక" వచ్చును.

చిఱుతుక, నెలతుక, వడతుక, మొ॥

ఆటాదులకు మతుబర్థంబున పుంలింగములకు "కాడు" అను ప్రత్యయంబును, స్త్రీలింగంబులకు "కత్తె" అను ప్రత్యయంబును వచ్చును.

వేటకాడు	వేటకత్తె
అందగాడు	అందకత్తె
పాటకాడు	పాటకత్తె

ఆట, వేట, పాట, విలు, వన్నె, వగ మొ॥ ఆటాదులు.

హాస్యకాడు అని తత్సమంబుపైన ప్రత్యయమువచ్చినది. ఇబ్బందిగాడు అని స్వార్థమునకూడ వచ్చినది. గిజిగాడు అనియు కలదు.

(వేటకాడు బహువచనము వేటకాఱు, వేటకాండ్రు).

ఆటమటాదులకు మత్వర్థంబున ఈడు అను ప్రత్యయము వచ్చును.

అటమటీఁడు, కమ్మరీఁడు, బానిసీఁడు, మందలీఁడు, పాదలీఁడు, మొక్కలీఁడు మొ॥

కల్లరీఁడు, మావటీఁడు, ఈఁడు, స్వార్థమున వచ్చిన రూపంబులు.

జాలాదుల కరివర్ణకం బగు.

జాలరి, జూదరి, తగవరి, సిగ్గరి, పొన్నారి, పూజారి, (ఇట దీర్ఘము)

ఇ వర్ణకం బోయాదుల కగు.

ఓయారి, జోగి,

చాకి మొదలగువానికి స్త్రీవాచకమై ఈ వర్ణకంబు వచ్చును.

చాకిత, సాలెత, గొల్లత, మాలెత, చెంచెత (చెంచీత),

మిండత, ముట్టుత, గుచ్చెత, వీనికి మత్వర్థంబున వచ్చినది,

వగాదులకు మత్వర్థంబున పుంలింగంబులకు లాడు అనియు, స్త్రీలింగంబులకు లాడి అనియు వచ్చును.

వగలాడు	వగలాడి
వన్నెలాడు	వన్నెలాడి

ముక్కు మొదలగువానికి ఈదభావద్యోతకమై "ఇడి" వచ్చును.

ముక్కిడి, వెరవిడి, నాయిడి మొ॥

"ఇత" వర్ణకము స్వార్థంబునందు కొన్నింటి కగును.

ఇంపు, ఇంపితము తప్పిదము.

తప్పిదము, ఒప్పిదము అని ఁదము" అను ప్రత్యయము తూడవచ్చును. కారప్రత్యయము అర్థవిశేషములందు కొన్నిటి కగును.

చెలికారము, నయగారము, నుడిగారము, కొలగారము
ఁడు, పరిమాణార్థంబునం దగును
కంచెఁడు, పీసెఁడు, బారెఁడు, పుట్టెఁడు.

దఘ్నార్థంబున బంటికొలఁదులగు.

మొలబంటి	మొలకొలఁది?
పీకబంటి	పీకకొలఁది

కాచ్ఛీల్యమునందు మారి, పోతు, మొదలగు ప్రత్యయములు వచ్చును.

మారి మాయలమారి, జిత్తులమారి
పోతు తిండిపోతు, వదరుబోతు, ప్రాగుబోతు
కోరు జగడాలకోరు, తప్పమముపై అబద్ధాలకోరు, అన్య దేశ్యముపై దగాకోరు,
దారు అంచనాదారు, పెత్తనదారు
కొట్టు వాపిరికొట్టు, చెడుగొట్టు

విశేషంబులు ప్రయోగంబులవలన తెలియునది.

అభ్యాసము

1. కాలములెన్ని? వానిని వివరింపుము?
2. ప్రేరణ మనఁజేమి? ఇందువచ్చు మార్పులం దెలుపుము?

3. ఆశీరాద్యర్థంబులందు వచ్చు ప్రత్యయము లెవ్వి?
4. ఆత్మనేపదము పరస్మైపదము వీనిని వివరింపుము?
5. సంస్కృతమున భావార్థమున సాధారణముగ వచ్చు ప్రత్యయ మెద్ది?

అ భ్యా స ము

1. తద్ధితప్రత్యయము లే యే యర్థములందు వచ్చును?
2. క్రింది పదములందలి ప్రత్యయములను వేరుచేసి వాని యర్థములను దెలుపుము?

1 వేటకత్తె 2 తిండిపోతు 3 చిన్నతికము 4 ముక్కుడి 5 కొంత లంటి 6 జాలరి 7 ఇంపితము 8 పొన్నారి.

3. ఈ క్రింది కృత్ప్రత్యయములు వచ్చిన శబ్దంబులం దెలుపుము?
కు, త, గడ, దల, క, పు, కువ, ఇక.

4. సమాసములు-సింహావలోకనము

అనేకపదంబులు కలిసి యేకపదముగుట సమాసము.

సమాసము లెన్నివిధంబులు? వాని లక్షణమేమి?

తత్పురుష, కర్మధారయ, ద్విగువు, ద్వంద్వము, బహువ్రీహి, అవ్యయీభావమునని సమాసము లాఱువిధంబులు

మొదటిపదము నామవాచకముగాని సర్వనామముగాని యయి రెండవ పదముయొక్క అర్థము ప్రధానముగానుండిన తత్పురుష సమాసము. వ్యతిరేకార్థమగు నఞ్ సమాసము తత్పురుషభేదము.

మొదటిపదముపైనే విభక్తిప్రత్యయము విగ్రహవాక్యమున నుండిన నా విభక్తి తత్పురుష యని గ్రహింపనగును.

రాజపురుషుడు, నీ భయము

విశేషణ విశేష్యములకు జరుగు సమాసము కర్మధారయసమాసము.

విశేషణ పూర్వపదము, విశేషణోత్తరపదము, విశేషణోభయపదము సంభావనాపూర్వపదము, అవధారణాపూర్వపదము, ఉపమానోత్తరపదము. ఉపమాన పూర్వపదము, అని కర్మధారయము ఏడువిధంబులుగ నుండును.

సంఖ్యావాచక విశేషణమునకు విశేష్యముతో సమాసము ద్విగువు. ముల్లోకములు.

సమాసపదము లన్నింటి యర్థము ప్రధానముగానుండిన ద్వంద్వసమాసము.

రామలక్ష్మణులు కాయగూరలు

అన్యపదార్థ ప్రధానము బహువ్రీహిసమాసము.

నీలకంఠుడు వనువ

మొదటిపదముయొక్క అర్థము ప్రధానముగా నుండిన నవ్యయీభావము.

ఇందు మొదటిపద మవ్యయముగా నుండును.

యథావకాశము.

సమాసమున విభక్తి లోపింపకుండిన నలుక్‌సమాసమగును.

కంఠేకాలుడు జనుపాంధుడు

నావలని భయము నీచేతి స్రొప్పు

నీతోడి సఖ్యము

సంస్కృతమున సిద్ధించిన సమాసమునకు తెనుగు ప్రత్యయాదులు చేర్చి తత్పురుషము గ్రహించిన నా సమాసము నకు సిద్ధసమాస మని పేరు.

పీతాంబరుడు
నీలకంఠుడు
జనుపాంథుడు మొ

రెండు తత్పురుషపదంబులకు సమాసము సాధ్యసమాసము.

హృద్యంపుపద్యము
సరసపు వచనము
పండితుల సభ
గురువునాజ్ఞ

తత్పురుషేతరములైన పదముల సమాస మాచ్చికము.

కేలుగమ్మి
చుట్టుకెదురు
తమ్మిసూడు

ఆచ్చికపదమును తత్పురుషపదమును సమసించిన మిశ్ర సమాసము. దొంగభయము.

సమాసపదముల మధ్యపదము విగ్రహమం దుండి సమాసమున లోపించిన మధ్యమపదలోప సమాసము.

జవ్వాజిసెట్టి, రతనాల వర్తకుడు, వంటలక్క మొ॥

అభ్యాసము

1. ఈ క్రింది వానిలో సమాసములు ?

1 పెరుగుపునిషి, 2 పాముకాటు, 3 పాపజాతి, 4 ముందు వెనుకలు 5 కవ్వడి.

2. ఈ క్రింది సమాసము లాచ్చికాదిభేదములలో నే తెగకుఁ జెందినవో తెలుపుము ?

1 రాజు, 2 చిగురుబోడి. 3 నాను పుస్తకము 4 కొక్కొ మొత్తము, 5 ప్రామిసుకులు, 6 పింగ పుఁగొదమ 7 రాజపుత్త్రుడు 8 నీ వచనము

3. ఈ క్రింది సమాసములందలి విశేషమేమి ?

1 నీతోడి సఖిత్వము, 2 నాచేతి ప్రోపు, 3 జవ్వాజిపెట్టి 4 పిన్న పెద్ద, 5 ముజ్జగములు.

5. సంధులు

అనునాసిక సంధి

వాక్ + మయము = వాఙ్మయము

అచ్ + మధ్యము = అఙ్మధ్యము

ఇందు క్ చ్ అనునవి అనునాసికమగు మ పరంబగు పుడు ఙ్ ఞ్ అని ఆవర్గ పంచమాక్షరములు వచ్చినవి. దీనికే అనునాసికసంధి యందురు.

క చ ట త ప లకు అనునాసికము పరంబగునపుడు ఆవర్గ పంచమాక్షరము (అనఁగా ఙ ఞ ణ న మ లు) వచ్చును.

వాక్ + మహిమ = వాఙ్మహిమ

అచ్ + మాత్రము = అఞ్మాత్రము

రాట్ + మాత్రుడు = రాణ్మాత్రుడు
జగత్ + మయము = జగన్మయము
అస్ + మేఘము = అమ్మేఘము

తెనుగు సంధులు

4, 5 భాగముల పార్శ్వ సింహావలోకనము

అభ్యాసము 1

1. సంధి, వికల్పము, బహుళము, యడాగమము, నిత్యము, వీనిని వివరింపుము ?
2. ఈ క్రింది సందులను వేరొర్చునుము ?
   1 సీతమ్మ, 2 కుంచెకు, 3 హరి యిచ్చెనో, 4 రాముఁ డతడు, 5 రామున కిచ్చెను, 6 ఆహాహా, 7 ఏగి యేగి, 8 నేన యిచ్చి తిని, 9 సీత యనెను, 10 వీమి యంటివి.
3. ద్రుతమునకు పరమగుట, నరళ స్థిరంబులు పరంబగునపుడు వచ్చు కార్యము లేవి ?
4. కళాసంధిని వివరింపుము ?
5. ద్రుతమునకు వర్గయుక్తరళేములు పరంబగునపుడు కార్యమేది ?

అభ్యాసము 2

1. ఆమ్రేడిత మనగేమి ? ఆమ్రేడితంబు పరంబగునపుడు విభక్తి లోపంబు బహుళంబు, దీనిని వివరింపుము.
2. ఆమ్రేడితంబు పరంబగునపుడు కడాదుల తొలిమచ్చుమోది వర్ణంబుల కెల్ల ద్విత్వంబు కారం బగును. దానికి నుదాహరణముల నిమ్ము ?

3. విధాత్రనాసతి 2 రాజునాజ్ఞ 3 నరసపు వచనము 4 చిట్టెలుక 5 కట్టెడురు 6 కుట్టుసుఱు, 7 నట్టిల్లు, 8 నిట్టూర్పు 9 విరసంపుమాట. ఇందలి వ్యాకరణ కార్యములం దెలుపుము.

4. వేదాది శబ్దంబుల కాలుశబ్దము పరంబగునపుడు వచ్చు కార్య మేమి? తత్సమంబుల 'కాలు' శబ్దము పరంబగునపుడు వచ్చు కార్య మేమి?

5. "టు" గాగమం బెప్పుడు వచ్చును?

6. ప్రాతాదులకు వచ్చు కార్య మేమి?

7. క్రొత్తశబ్దంబునకు సమాసంబున వచ్చు కార్యము లెవ్వి?

8. అన్యంబులకు సహిత మిక్కార్యంబులు చూపట్టెడు. దానికి ఉదాహరణముల నిమ్ము

అభ్యాసము.

1. ఈ క్రిందివానిని వేరుచేసి సంధికార్యములను వేర్కొనుము.
1 ఉండుండుము, 2 నాయందలి కరుణ, 3 ఇల్లాలు, 4 నాది, 5 నావి, 6 నానాను, 7 పట్టపగలు, 8 క్రొగ్గండి, 9 నెమ్మది, 10 లేదమ్మ, 11 సాగసుందనము, 12 చేయు నతడు, 13 వేపచెట్టు, 14 జనపనార, 15 నేసఁబ్రాలు, 16 తనయంచె, 17 వచ్చెం గంధర్వుడు, 18 పీనెడు

2. ఈ క్రిందివానికి సంధిచేసి సిద్ధరూపములను వ్రాయుము.

1. శ్రీ+పాలింపగ	10 వేగ+వేగ
2 పుట్టిన+ఇల్లు	11. కడు+అరిది
3 వాంఛ+ఏది	12. చూలు+ఆలు
4 నాని+ప్రాణము	13. చిరుఱు+ఆకు
5 కడుపు+చిచ్చు	14 సింగము+కొదమ
6 ముద్ద+ఆలు	15 ఊరన్+పిచ్చుక
7. ముద్దు+ఉంగరము	16 క్రొత్త+పనిడి
8. పామ+జన్నిదము	17. ఎమ్మె+మొక్క
9. పూవు+తోట	18 ఎచ్చటన్+ఎచ్చటన్

3. ఈ క్రిందిసూత్రములకు మూడేసి లక్ష్యముల నిమ్ము.

పశ్చాదులం పరంబగునపుడు ము వర్ణంబునకు లోపపూర్ణబిందు వులు విభాష నగు.

2 తాను నేను పదంబుల ద్రుతంబునకు సంశ్లేషంబులేదు.

3 సమాసంబున ద్రుతంబునకు లోపంబగు.

4 అవసానంబు ద్రుతంబునకేని ద్రుతస్వరంబునకేని లోపంబు బహులంబుగా నగు.

కొన్ని విశేషరూపములు

చదువు+చదువు=చదువు గిదువు (లేదు)

ఇచ్చట నింద్యార్థమున నామేడితము వచ్చినది. అప్పుడు ఆమ్రేడితమునందలి మొదటియక్షరమునకు గి వచ్చినది.

నిందయం దామ్రేడితముగకు హ్రస్వదీర్ఘములకు గి, గీలు వచ్చును.

రావణాసురుడు గీవణాసురుడు

కుంభకర్ణుడు గింభకర్ణుడు

ఆమ్రేడితంబు పరంబగునపుడు మధ్యమ ము డు లకు లోపంబు వైకల్పికంబు.

ఉండుము+ఉండుము=ఉండుండుము, ఉండుముండుము

హలవసానంబులు పరంబగునపుడును మధ్యను ము వర్ణంబునకు లోపంబు కానంబడుచున్నది.

నన్నుచూడు నన్ను చూడుము

అనుకరణ సంధులు

అనుకరణంబున తుది విసర్గకు లోపంబగును.

ఉ॥ తుభ్యం నమఃఅనె=తుభ్యం నమ అనె. ఒకచో తుది అకారమున కోకారముకూడ వచ్చును.

రామాయ నమో యనియె

అనుకరణంబున తుది హల్లునకు ద్విత్వంబగును.

దాసోహమ్+అనియె=దాసోహమ్మనియె.

అనుకరణంబున ఉకారాంతములకు వుగాగమం బగును.

ఇయంధేనుఃఅనె=ఇయంధేను వనె.

అనుకరణంబున తుది దీర్ఘంబునకు హ్రస్వంబు రాదు.

'పాతుమాం పరమేశ్వరీ అని

'జయ పూతనాఘాత.'

అంటితి నమశ్శివాయ పావాత్మరావి. ఇట్లనుకరణంబు లేకయు ప్రయోగంబులు కలవు.

లు, ల, న లు పరంబగునపుడు మువర్ణంబునకు లోపంబును, పూర్వస్వరంబునకు దీర్ఘంబును బహుళంబుగా నగును. వ్రజము+లు = వ్రజాలు కాలము+న = కాలాన

విశేష రూపములు

అంత+డాక=అందాక

ఇంత+డాక=ఇందాక

ఎంత+డాక=ఎందాక

అచ్చము + తెలుపు = అచ్చ తెలుపు
ఆవు + తోక = ఆఁదోక
ఆ + వలను = ఆవలను
ఇరు + పంది = ఇబ్బంది
ఉద్ద + దరి = ఉద్దరి
ఏటము + వాలు = ఏటనాలు
కుఱుచ + మాపు = కుఱుమాపు
చిమ్మనము + క్రోవి = చిమ్మనగ్రోవి
తెగువ + దారి = తెగుదారి
దట్టము + కెంపు = దట్ట కెంపు
నాలుగు + నాళ్లు = నాన్నాళ్లు
మూడు + నాళ్లు + మూన్నాళ్ళు
నిజము + కల = నిక్కల
పసిమి + పట్టు = పసిపట్టు
పొన్ను + గట్టు = పొంగట్టు
నాటకము + సాల = నాటకసాల
మిండడు + తపసి = మిండతపసి
మూడు + ఏడు = ముయ్యేరు
మొగ + సాల = మోసాల
సగము + పాలు = సాఁబాలు
నుంకము + సరకు = నుంకసరకు
ఏడు + పది = డెబ్బది
పది + తొమ్మిది = పందొమ్మిది
ఏను + పది = ఏఁబది

తొమ్మిది+పది=తొంబది
ఆఱు+పది=అఱువది
ఎనిమిది+పది=ఎనుబది
పెద్ద+తనము=పెత్తనము
పది+రెండు=పండ్రెండు
వాఁడు+తెర=నాఁతెఱ
వాలు+అమ్మ=వాలుఱమ్మ
వలిపము+వెన్నెల=వలిపవెన్నెల
ముందు+కలను=ముంగల
ఇట్టి విశేషరూపములు కలవు.

ఆచ్చికపదంబులం దిట్లు వర్ణలోపాదులు పెక్కు-తేఱుగుల కానంబడుచున్నవి.

అభ్యాసము

1 అనుకరణంబున విసర్గకు వచ్చు కార్యము లేవి?
2 ఆమ్రేడితంబునకు గి గీ లు ఎప్పుడు వచ్చును?
3 అనునాసిక సంధిని వివరింపుము?
4 ఈ క్రింది పదములను వేరుచేయుము?

1 మాత్రాన, 2 సాబాలు, 3 రెన్నాళ్లు, 4 నలువది, 5 ఇన్నార్యు, 6 నాన్నాళ్లు, 7 అంకొక, 8 ఆరోకళ, 9 ముంగల.

6. విభక్తిప్రత్యయములు

విభక్తియన నేమి?

వాక్యమునందు అన్వయము కలిగించు ప్రత్యయములకు విభక్తులని పేరు.

కారకమన నేమి?

విభక్త్యర్థాదుల తెలుపునది కారకము.

కారక మనగా క్రియాన్వయమును తెలుపునది యని భావము. లేక క్రియను పుట్టించునది. అన్ని విభక్తులును క్రియతో నన్వయింపవు. సంబోధన ప్రథమ, కంటె, యొక్క- విభక్తులును క్రియతో నన్వయింపవు.

కర్మకారకము, కర్తృకారకము, కరణకారకము, సంప్రదానకారకము, అపాదానకారకము, అధికరణకారము అని కారక మారువిధంబులు. వీనికే కారకషట్కమందురు.

ప్రథమా విభక్తి

డు ము వు న ఇవి ప్రథమైకవచన ప్రత్యయములు. విభక్తి ప్రత్యయము లొప్పించి ఏ విభక్తిప్రత్యయమును లేకున్నను ప్రథమావిభక్తియే యగును. లు బహువచనప్రత్యయము.

ఉక్తార్థమందు ప్రథమ వచ్చును.

రాముడు పాఠము చదివెను.

సంబోధనంబున ప్రథమ వచ్చును. దీనికి క్రియాన్వయము లేదు. ఓ రాముడా నీవు రమ్ము.

అను మొదలగువానితో గూడిన విశేషణములకు ప్రథమ వచ్చును

జనకుడు మహావీరుడగు రామునకు సీత నిచ్చెను.

వీరునకు రామునకు నిచ్చెను, అనియు నుండును.

జడవాచక కర్మములకును ప్రథమ వచ్చును.

మేడ దిగితిని మొ

గుట్టము దిగెను వేటవెళ్ళెను.

అని యితర విభక్త్యంతములకును ప్రథమ వచ్చును. ఇచ్చటికి మాయూరు నాలుగు క్రోసులు.

ఇచ్చటకు, మాయూరునకు అని భావము

ద్వితీయా విభక్తి

క్రియచే చెప్పబడని కర్మవాచకపదమునకు ద్వితీయ వచ్చును.

రాముడు పారమును జదివెను.

కోరు, యాచించు, పితుకు, వేడు, అడుగు, మొదలగునవి ద్వికర్మక ధాతువులు.

గొల్లవాడు ఆవును పాలను పితికెను.

ఉద్దేశార్థంబున ద్వితీయవచ్చును.

వగ్గముగూర్చి తపించిరి.

జడవాచకములగు వాని తృతీయాసప్తములకు ద్వితీయ బహుళంబుగా నగును.

34 రాముడు వాలిని కోలను కూలనేసెను.
కోలచేత అనుటకు ద్వితీయ వచ్చినది.
వాడు నేలను కూలెను. నేలయందు అని భావము.

తృతీయా విభక్తి

క్రియచే చెప్పబడని కర్మకు చేత వర్ణకం బగును.
రామునిచే పారము చదువబడెను.
దీనికే కర్తృకారక మందురు.
ఇట్లు క్రియచే చెప్పబడనికారణమునకు చేతన్ తోడన్ ప్రత్యయములు వచ్చును,
రాముడు బాణములచే శత్రువులను సంహరించెను.
బాణము, కరణము, దానిదెలుపు పదమునకు చేత వర్ణకము వచ్చినది.
దీనికి కరణకారక మందురు.
హేతువునకు వినుట, తెలియుట మొదలగు నర్థము లందును, వలనకు బదులు చేత వచ్చును.
ధనముచేత సౌఖ్యము కలుగును
విద్యచే కీర్తి వచ్చును.
వానిచే కప్పము గొంటిని
పడుంబున ధనమువలన అనియు నుండును
సహార్థ తుల్యార్థములందును తో, తోడలు వచ్చును.
గురువు శిష్యులతో వచ్చెను
నన్నయభట్టు వ్యాసునితో సమానుడు.

జడవాచకములమీద చేతకు «చేసి» అనునది వచ్చును
విప్రసంబోధన జేసి, గద్గదభాషితములఁ జేసి
ఇట్లుదానంజేసి, దీనంజేసిఅని యుపయోగంబులు కలవు.

జడవాచకంబులమీది తోడకు, మై, మెయి అను నవియు వచ్చును.

నేర్పుమైన్, నేర్పుతో నేర్పుమెయిన్
తోడకు, తోడుత ననియు ప్రయోగంబుకలదు.
'ప్రాణముతోడుత నున్నవాడవే.'
తోడకు వ్యస్త ప్రయోగంబును కలదు
"క్రోడ మాటాడ కునికి"

(ఆఖ్యాతకు) నియమపూర్వక విద్యాభ్యాసంబున గురు వాచక పదమునకు తోడ వచ్చును,

కృష్ణుఁడు సాందీపునితోడ వేదంబులు చదివెను.

దీనికి సాందీపునివద్ద అనియు, సాందీపునివలన ననియు నిప్పుడందురు.

చతుర్థీ విభక్తి

దానాదిక్రియల కుద్దేశ్యమగుదానికి చతుర్థి యగును. (సంప్రదాన కారకము)

రాముడు సుగ్రీవునికొఱకు రాజ్యంబు నిచ్చెను.
నన్యాసి భిక్షకై వెడలెను.
పక్షంబున, సుగ్రీవునకు, భిక్షకు అని షష్ఠి వచ్చును.
చతుర్థ్యర్థమున కోసము, కోసరము పొంచె అనునవి

వాడుకలోనికి నవీనముగ వచ్చినవి. కోసరము, కోసము గ్రాంథిక కంబులు కావండ్రు. ప్రయోగంబులు కలవు.

"నీకోసమేకదా నీరజాక్ష"

"దానికోసరమెకదా తలచుచుంట"

కోసరము అను ప్రయోగము శిష్టసమ్మతముకాదు.

పంచమీ విభక్తి

అపాయ, భయాదులు దేనివలన నగునో దానికి వలన వర్ణకంబగును.

ధర్మమువలన పరాకు చెందెను.

రాక్షసులవలన భయపడితిని.

ఒకచో షష్ఠియు నగు

దొంగలకు భయపడితిని

ఒకచో జడవాచకముల సప్తమీ రూపములపైపంచమ్యర్థమున ఉండి, ఉంచి బహుళముగా కానంబడుచున్నవి.

ఇంటినుంచి, బ్రహ్మలోకంబుననుండి.

ఇవి వ్యావహారికములని కొంద రందురు. హిమగిరివలననుండి అనియు వ్యవహారముకలదు.

నిర్ధారణమునందు కంటె వర్ణకంబగు
అపేక్షికంటె మరణము మేలు
లోభికంటె దరిద్రుడు మేలు

కొన్నియెడల అన్నంత క్రియల మీదను పట్టి వర్ణకం బగును.

నీవు కలుగంగఁబట్టి.
సప్తమీరూపంబుపై పట్టి కాననగును.
పెద్దకాలంబునం బట్టి
ద్వితీయపైపట్టి ఆధునిక ప్రయోగములందు కలదు.
నీవు వచ్చుటఁబట్టి

షష్ఠీ విభక్తి

సంబంధార్థమున యొక్క వచ్చును.

జన్యజనకభావము, స్వస్వామి సంబంధము, గుణగుణి భావము మొదలగునవి సంబంధంబులు. వానియందు యొక్క వచ్చును. దీనికే శేషషష్ఠి యందురు. యొక్క వాక్యమధ్యమున వాడుట రమ్యమైనది కాదండు.

నా పుస్తకము, నాయొక్క పుస్తకము అని అర్థము

వానికి తమ్ముడు, పార్థునకు చెలికాడు అని కి, కు, లు కూడ వచ్చును.

నీదు పుస్తకము అని యొక్కకు బదులు 'దు' వచ్చినది.

నిర్ధారణంబున లో, లోపల వర్ణకంబులు వచ్చును.

వారిలో వీడు మిన్న.
పండితులలో నేను గొప్పవాడను.
పక్షంబున పండితులందు అనియు కలదు.

సప్తమి

అధికరణంబున సప్తమి యగును.

భూమియందు ప్రాణు లున్నవి.

దూరము, దగ్గర మొదలగు నర్థములందు సప్తమి వచ్చును.

దూరమందు వసించితివి.

ఇంటికి సమీపమందు పాఠశాల కలదు.

కొన్నిమొడల ఒక విభక్తికి మఱియొక విభక్తియు నగును.

రాముడు గురువుల కనియెను.
రాముఁ గురువులతో ననియెను.
అది వానిని చెందును.
అది వానికి చెందును.
వారు సుఖ ముండిరి.
వారు సుఖముతో నుండిరి.
నా చెప్పిన
నేను చెప్పిన
నా కచ్చటికి పోరాదు.
నే నచ్చటికి పోరాదు.

విశేషణ విశేష్యములకు లింగవచన విభక్తులు సమానంబుగ నగును.

నీవు ధన్యుడవు
మీరు ధన్యులరు.

ఇచ్చట నానాశబ్దముల విశేషణముల కేకవచనంబున వు ను, లును బహువచనంబున రు, ము లును వచ్చును. ఇవి పరంబగునపుడు తుది ఉకారంబున కకారం బగును.

ర చ న

సామాన్యదోషములు

ము కారంబును వు వ్రా వొ వో లును పదాదిని వాడరాదు.

తప్పు	ఒప్పు
యతడు	అతడు
యామె	ఆమె
యిప్పుడు	ఇప్పుడు
యేమి	ఏమి
వూరు	ఊరు
వుత్తరము	ఉత్తరము
వోర్మి	ఓర్మి
వోడ	ఓడ

వట్టువసుడి క్రావడి నీనిని మార్చి వ్రాయరాదు.

తప్పు	ఒప్పు
ధృతరాష్ట్రుడు	ధృతరాష్ట్రుడు
తృటి	త్రుటి

ఋ, రు వీనిని మార్చి వ్రాయరాదు.

త	ఒ
ఋతము	రుతము (ధ్వని)
రుణము	ఋణము
రుషి	ఋషి
రుతువు	ఋతువు
ఋగ్మత	రుగ్మత

శ ష, లను మార్చి వ్రాయరాదు.

త	ఒ
శీత	షీత
శనగలు	సెనగలు
సుక్లము	శుక్లము
సుచి	శుచి
సూరుడు	శూరుడు
శూర్యుడు	సూర్యుడు
సిక్కు	చిక్కు
సింపు	చింపు
ప్రవేషము	ప్రవేశము
పుస్యమి	పుష్యమి

ఠ ధ లను మార్చి వ్రాయరాదు.

రధము	రథము
ప్రథానుడు	ప్రధానుడు
ప్రధితుడు	ప్రథితుడు
స్థితి	స్థితి

ష ణ లను మార్చి వ్రాయరాదు.

త	ఒ
తార్క్ష్య	తార్క్ష్యణ
ప్రాసము	ప్రాణము
వీన	వీణ
దుర్ణయము	దుర్నయము

ఖ, ఘ లను మార్చరాదు

త	ఒ
వైశాఘము	వైశాఖము
మేఖము	మేఘము

ఒత్తులను మార్చరాదు

త	ఒ
సంభందము	సంబంధము
బేధము	భేదము
భాద	బాధ

అనుస్వారమును బిందువుగ వాడరాదు,

త	ఒ
వనం	వనము
ధనం	ధనము
సంతోషం	సంతోషము
భయం	భయము

దుష్ట హల్సంయోగములు చేయరాదు

త	ఒ
కాకుస్థుడు	కాకుత్స్థుడు
శరశ్చంద్రిక	శరచ్చంద్రిక
తశ్శిరము	తచ్ఛిరము

ప్రార్థనార్థకమును వ్యతిరేకార్థముగ వాడరాదు

త	ఒ
వండమని	వండుమని
చేయమని	చేయుమని
రక్షింపమని	రక్షింపుమని
వేయమని	వేయుమని
చూడమని	చూడుమని

క్త్వార్థకమునకు సంధిచేయరాదు.

త	ఒ
వండి+అనెను వండనెను	వండియనెను
చేసిచ్చెను	చేసి యిచ్చెను

ఔపవిభక్తికముల నసౌపవిభక్తికములుగ వ్రాయరాదు

త	ఒ
గోయిలోపల	గోతిలోపల
నేయికుండ	నేతికుండ
కనురెప్ప	కంటిరెప్ప

ద్రుతప్రకృతికములను దీర్ఘాంతములుగ వాడరాదు.

త	ఒ
అంతా	అంతన
కూడా	కూడన
ఇంకా	ఇంకన్
చాలా	చాలన్

సముచ్చయమును ద్వితీయాంతముగను, దీర్ఘాంతముగను వాడరాదు.

త	ఒ
రాముడున్నూ రాముడునూ రాముడన్ను	రాముడును

వాక్యదోషములు

లింగవచనదోషములు, విశేషణ విశేష్యదోషములు.

నీ వెవరిని చింతించుచుంటివో వాడు రాలేదు.

ఇందు వారు రాలేదు అని యుండవలెను.

తప్పు	ఒప్పు
బుద్ధిమంతుడగు నామె	బుద్ధిమంతురాలగు నామె
మీరు గొప్పవాడు	మీరు గొప్పవారు

పునరుక్తి దోషములు

తప్పు	ఒప్పు
సింహాచలము కొండ	సింహాచలము
మనోవ్యధచే పీడింపబడి బాధనొందెను	మనోవ్యధచే పీడింపబడెను

అన్యభాషా సంప్రదాయము

ఆంగ్లమునను సరించి లేక ఇతర భాషల ననుసరించి తెనుగుసంప్రదాయమును మార్చరాదు.

అన్య భా॥ సాం	
త	ఒ
వాడు వచ్చియున్నాడు	వాడు వచ్చినాడు
ఈపుస్తకము నాదైయున్నది	ఈపుస్తకము నాది
అది సుద్దయొక్క ముక్క	అది సుద్దముక్క
నేను రెండు కలములు కలిగి యున్నాను	నాకు రెండు కలములు కలవు

మత్తకోకిల

మత్తకోకిల వృత్తమును సమానరంగ నృపాలకా.

గ స జ జ భ ర అను గణంబులు మత్తకోకిల పద్య పాదము. 11 వ యక్షరము యతిస్థానము.

మాలిని

న న మ య య అనుగణంబులు మాలినీపద్యపాదము. తొమ్మిదవ యక్షరము యతి.

మానినీవృత్తము.

కారములున్ క్రియగన్నొన నేడు భకారము లొక్కగకారముతో



ఏడు భగణములు గురువు మానినీపద్యపాదము. ఏడేసి యక్షరముల కొక యతిచొప్పున నుండును.

పునరుక్తి దోషంబులు

తప్పు	ఒప్పు
సింహాచలము కొండ	సింహాచలము
మనోవ్యథచే పీడింపబడి	మనోవ్యథచే
బాధనొందెను	పీడింపబడెను

అన్యభాషా సంప్రదాయము

ఆంగ్లమునను సరించి లేక ఇతర భాషల ననుసరించి తెనుగుసంప్రదాయమును మార్చరాదు.

అన్య భా॥ సాం	
త	ఓ
వాడు వచ్చియున్నాడు	వాడు వచ్చినాడు
ఈపుస్తకము నాదైయున్నది	ఈపుస్తకము నాది
అది సుద్దయొక్క ముక్క	అది సుద్దముక్క
నేను రెండు కలములు కలిగి యున్నాను	నాకు రెండు కలములు కలవు

8. అలంకారములు

ఒకేపదము భిన్నార్థములు వచ్చునట్లు పలుమారు రుచ్చరించుట యమకము.

ఇంతవిత్త నేవారికి నవారిగ నే జగాన గాననను

అప్రస్తుత ప్రశంసాలంకారము :

అప్రస్తుతమును వర్ణించుచుండ ప్రస్తుతార్థము స్ఫురించుట అప్రస్తుతప్రశంసాలంకారము.

మేఘమునుతక్క నితరుల యాచింపని చాతకములు ధన్యములు.

సమాసోక్తి :

విశేషణసామ్యాదులచే నప్రస్తుతార్థస్ఫూర్తిసమాసోక్తి.

రక్తుఁడగు చంద్రుడు ఐంద్రీముఖమును చుంబనము చేయుచున్నాడు.

దీపకము :

వర్ణ్యావర్ణ్యములకు ధర్మైక్యము దీపకము.

ప్రతాపముచే శూరుడును, తాపముచే సూర్యుడును ప్రకాశించుచున్నారు.

పునరుక్తి దోషంబులు

తప్పు	ఒప్పు
సింహాచలము కొండ	సింహాచలము
మనోవ్యథచే పీడింపబడి	మనోవ్యథచే
బాధనొందెను	పీడింపబడెను

అన్యభాషా సంప్రదాయము

ఆంగ్లమునను సరించి లేక ఇతర భాషల ననుసరించి తెనుగుసంప్రదాయమును మార్చరాదు.

అన్య భా॥ సాం	
త	ఒ
వాడు వచ్చియున్నాడు	వాడు వచ్చినాడు
ఈపుస్తకము నాదైయున్నది	ఈపుస్తకము నాది
అది సుద్దయొక్క ముక్క	అది సుద్దముక్క
నేను రెండు కలములు కలిగి యున్నాను	నాకు రెండు కలములు కలవు

8. అలంకారములు

ఒకేపదము భిన్నార్థములు వచ్చునట్లు పలుమా రుచ్చరించుట యమకము.

ఇంతవిత్త నేవారికి నవారిగ నే జగాన గానను

అప్రస్తుత ప్రశంసాలంకారము :

అప్రస్తుతమును వర్ణించుచుండ ప్రస్తుతార్థము స్ఫురించుట అప్రస్తుతప్రశంసాలంకారము.

మేఘమునుతక్క నితరుల యాచింపని చాతకములు ధన్యములు.

సమాసోక్తి :

విశేషణసామ్యాదులచే నప్రస్తుతార్థస్ఫూర్తిసమాసోక్తి.

రక్తుఁడగు చంద్రుడు ఐంద్రీముఖమును చుంబనము చేయుచున్నాడు.

దీపకము :

వర్ణ్యావర్ణ్యములకు ధర్మైక్యము దీపకము.

ప్రతాపముచే శూరుడును, తాపముచే సూర్యుడును ప్రకాశించుచున్నారు.

9. ఛందస్సు

భ. ర. న. భ. భ. ర. వ. అనుగణంబు లుత్పలమాల పద్యపాదము.

న. జ. భ. జ. జ. జ. ర. అను గణంబులు చంపక మాల పద్యపాదము.

ఉత్పలమాల గణంబులు

చంపకమాల గణంబులు



ఇందు ఉత్పలమాల యందలి మొదటిగురువు రెండు లఘువులుగ మార్చిన చంపకమాల యగును.

మ స జ స త త గ శార్దూలపద్యపాదము.

స భ ర న మ య వ మత్తేభపద్యపాదము.

శార్దూలము

మత్తేభము

శార్దూలమునందలి మొదటిగురువు రెండు లఘువులుగ మార్చిన మత్తేభపద్యపాద మగును.

మత్తకోకిల

మత్తకోకిల వృత్తమును సమానరంగ నృపాలకా.

గ స జ జ భ ర అను గణంబులు మత్తకోకిల పద్య పాదము. 11 ఏ యక్షరము యతిస్థానము.

మాలిని

యవని దగును మాలిన్యాఖ్యచే రంగధీరా.

న న మ య య అనుగణంబులు మాలినీపద్యపాదము. తొమ్మిదవ యక్షరము యతి.

మానినీవృత్తము.

కారములున్ క్రియగన్గొన నేడు భకారము లొక్కగకారముతో



ఏడు భగణములు గురువు మానినీపద్యపాదము. ఏడేసి యక్షరముల కొక యతిచొప్పున నుండును.

కవిరాజ విరాజితము.

న జ జ జ జ జ

ప్రథమము వనోక్క- నకార మునాఁటు జకార ములుఁ బ

జ వ

రగంగ వకా

రమును నొడంబడి రాఁ గవిరాజవిరాజిత మన్నది రామనిభా

ఒక నగణము, నాఱు జకారములును, వకారమును కవిరాజవిరాజిత పద్యపాదము. 1-8-వ యక్షరములు యతి స్థానములు.

తరువోజ

నగ సల సల న

శత్రుమఖు త్రితయంబు జలజాప్తు డొక్కఁడు

నగ సల సల హ

శతమఖు త్రుళు మోద చను విశ్వ మంబు

మూఁడింద్రగణములు నొక సూర్యగణము. మూఁడింద్ర గణములు ఒక సూర్యగణము తరువోజపాదము. ప్రతిమూఁడవ గణాద్యక్షరమువందును యతి నుంచవలెను.

ద్విపదకు మూఁడింద్రగణములు, నొక సూర్యగణము నొక పాదమునకుండి, ఇట్టి పాదములు రెండుండును.

ఒక ద్విపద తరువోజపద్యపాద మగును.

నాలుగు ద్విపదలు ఒక్క ప్రాసతోనొప్పిన తరువోజ యగును.

— —

ప్రకృతి వికృతులు

ప్ర	వి	ప్ర	వి
అంగారము	ఇంగలము	ఇక్షు	ఇంచు
అంతఃపురము	అంతిపురము	ఇష్టకము	ఇటిక
అక్షరము	అక్కరము	ఈర్ష్య	ఈసు
అగ్ని	అగ్గి	ఉపాధ్యాయుడు	ఒజ్జ
అటవి	అడవి	ఉరము	ఱొమ్ము
అనాథ	అనద	ఊర్ణా	ఉన్ని
అనేకపము	ఏనుగు	ఊష్మ	ఉమ్మ
అపూపము	అప్పము	ఋక్షము	రిక్క
అప్సరస	అచ్చర	ఋషి	రుసి
అమవస	అమాస	ఏకాంతము	ఏకతము
అమావాస్య	అమవస	కంరము	గొంతు
అరుంధతి	అరంజోతి	కథ	కత
అర్పణ	అప్పన	కంథ	బొంత
అశ్రద్ధ	అసడ్డ	కపిల	కవిల
ఆండోళిక	అందలము	కస్తూరి	కస్తురి
ఆకాశము	ఆకసము	కాంజిక	గంజి
ఆజ్ఞప్తి	ఆనతి	కాచము	గాజు
ఆర్య	అయ్య	కార్యము	కర్సము
ఆశ్రయము	ఆసరా	కిరీటి	క్రీడి
ఆహారము	ఓగిరము	కుంతి	గొంతి
ఆళి	ఓలి	కుడ్యము	గోడ

ప్ర	వి	ప్ర	వి
కురటకము	గోరంట	నృత్తము	నెత్తము
కుక్కురము	కుక్క	నేమి	నెమ్మి
కృష్ణ	కన్నయ్య	పండిత	పంతులు
క్రూరుడు	కూళ	పటీ	పక్క
క్షీరము	ఖీరము	పలలము	పొలసు
గుచ్ఛము	గుత్తి	పాయసము	పాసెము
గృధ్రము	గ్రద్ద	పింఛము	పించెము
గోష్ఠము	గొట్టము	పింఠా	పేట
చంద్రమసుడు	చందమామ	పిష్టము	పిండి
చంపక	సంపెగ	పుణ్యము	పున్నెము
చక్రవాకము	జక్కవ	పురీ	ప్రోలు
చణక	సెనగలు	పుస్తకము	పొత్తము
చిత్రము	చిత్తగువు	పేటీ	పెట్టె
తపస్వి	తపసి	ప్రతిజ్ఞ	ప్రతిన
తాంబూలము	తమ్మలము	ప్రవాళము	పవడము
దిశ	దెస	ప్రాయశ్చిత్తము	పాచితము
ద్యూతము	జూదము	బలిష్ఠుడు	బల్లిదుడు
ద్వీప	దుగ	భక్తి	బత్తి
నర్తకుడు	నట్టు	భాష	బాస
నాకబలి	నాగవల్లి	భీభత్సుడు	విచ్చుడు
నిత్య	నిచ్చలు	భోజనము	బోనము
నిమేషము	నిముసము	ముక్తము	ముత్యము
నీరాజనము	నివాళి	మృత్యుప్ర	మిత్తి

ప్రకృతి-వికృతులు

ప్ర	వి	ప్ర	వి
ముఖము	మొగము	వైద్యుడు	వెజ్జు
మాస్తుడు	మొఱకు	వ్యవహారి	బేహారి
మేఘము	మొయిలు	శర్కర	చక్కెర
యజ్ఞము	జన్నము	శయ్య	సెజ్జ
యముడు	జముడు	శ్మ	సద్దు
యామము	జాము	శూర్పనఖ	చుప్పనాతి
యువతి	ఉవిద	శృంగారము	సింగారము
యోధుడు	జోదు	శ్రీ	సిరి
రథము	అరదము	సంజ్ఞ	సన్న
రాష్ట్రకూటుడు	రక్కసుడు	సంతోషము	సంతసము
రాజహంస	రాయంచ	సాక్షి	సాకిరి
రుద్రాక్ష	రుద్రాక	సుధా	సుద్ద
లక్ష్మి	లచ్చి	సూక్తి	సుద్ది
లాక్షా	లక్క	స్నిగ్ధము	నిద్దము
వర్ణము	వన్నె	స్నేహము	నెయ్యము
వాపి	బావి	స్నానము	తానము
విజ్ఞాపనము	విన్నపము	సంధ్య	సంజ
వినాయకుడు	వెంకయ్య	హంస	అంచ
	వెనకయ్య	హింగు	ఇంగువ
విరాగి	బైరాగి	హృదయము	ఎద
విష్ణుడు	వెన్నుడు		

వ్ర	వి	వ్ర	వి
కురటకము	గోరంట	నృత్తము	నెత్తము
కుక్కురము	కుక్క	నేమి	నెమ్మి
కృష్ణ	కన్నయ్య	పండిత	పంతులు
క్రూరుడు	ఊళ	పక్షి	పక్కి
క్షీరము	కారము	పలలము	పొలసు
గుచ్ఛము	గుత్తి	పాయసము	పాసెము
గృధ్రము	గ్రద్ద	పింఛము	పించెము
గోష్ఠము	గొట్టము	పింఠా	పేట
చంద్రమనుడు	చందమామ	పిష్టము	పిండి
చంపక	సంపెగ	పుణ్యము	పున్నెము
చక్రవాకము	జక్కవ	పురీ	ప్రోలు
చణక	సెనగలు	పుస్తకము	పొత్తము
చిత్రము	చిత్తరువు	పేటీ	పెట్టె
తపస్వి	తపసి	ప్రతిజ్ఞ	ప్రతివ
తాంబూలము	తమ్మలము	ప్రవాళము	పవడము
దిశ	దెస	ప్రాయశ్చిత్తము	పాచితము
ద్యూతము	జూదము	బలిష్ఠుడు	బల్లిదుడు
ద్వీక	దుగ	భక్తి	బత్తి
నర్తకుడు	నట్టు	భాష	బాస
నాకబలి	నాగవల్లి	భృత్యుడు	విచ్చుడు
నిత్య	నిచ్చలు	భోజనము	బోనము
నిమేషము	నిమిషము	ముక్తము	ముత్యము
నీరాజనము	నివాళి	మృత్యువు	మిత్తి

ప్ర	వి	ప్ర	వి
ముఖము	మొగము	వైద్యుడు	వెజ్జు
మూర్ఖుడు	మొఱకు	వ్యవహారి	బేహారి
మేఘము	మొయిలు	శర్కర	చక్కెర
యజ్ఞము	జన్నము	శయ్య	సెజ్జ
యముడు	జముడు	శ్నము	సద్దు
యామము	జాము	శూర్పనఖ	చుప్పనాతి
యువతి	ఉవిద	శృంగారము	సింగారము
మోధుడు	జోదు	శ్రీ	సిరి
రథము	అరదము	సంజ్ఞ	సన్న
రాక్షసుడు	రక్కసుడు	సంతోషము	సంతసము
రాజమాంస	రాయంచ	సాక్షి	సాకిరి
రుద్రాక్ష	రుదురాక	సుధా	సుద్ద
లక్ష్మి	లచ్చి	సూక్తి	సుద్ది
లాక్షా	లక్క	స్నిగ్ధము	నిద్దము
వర్ణము	వన్నె	స్నేహము	నెయ్యము
వాపి	బావి	స్నానము	తానము
విజ్ఞాపనము	విన్నపము	సంధ్య	సంజ
వినాయకుడు	వెంకయ్య	హంస	అంచ
	వెనకయ్య	హింగు	ఇంగువ
విరాగి	బైరాగి	హృదయము	ఎద
విష్ణుడు	వెన్నుడు		

నానార్థములు

అంబరము	ఆకాశము, వస్త్రము
అగము (నగము)	చెట్టు, పర్వతము, పాము
అనయము	అశుభము, ఆపద, ఎల్లప్పుడు,
అబ్దము	సంవత్సరము, మేఘము
అభిమానము	గర్వము, ప్రేమ, (పేమ అని ఇప్పటివాడుక)
అమృతము	పీయూషము, పాలు, స్వర్గము, తిప్పతీగ
అరిష్టము	కాకి, వేపచెట్టు, శుభము, అశుభము.
అర్థము	నగము, కార్యము, ధనము, శబ్దార్థము
అవసరము	సమయము, అవకాశము.
ఆళి	పంక్తి, చెలికత్తె
ఇనుడు	సూర్యుడు, ప్రభువు
ఊర్మిక	అల, ఉంగరము
ఋక్షము	ఎలుగుగొడ్డు, రిక్క
ఎడ	దూరము, సంధి, విఘ్నము, చోటు
కటకము	కొండనడుమ, రాజధాని
కరము	చేయి, పన్ను, కిరణము
కాండము	రామాయణభాగము, చెట్టుమొదలు
కోటి	సముదాయము, అంచు, నీరు.
ఖగము	బాణము, పక్షి
ఘనుడు	మేఘుడు, గొప్పవాడు
జాలము	వల, కిటికి, సముదాయము
జీమూతము	మేఘము, మబ్బు

తరణి	ఓడ, సూర్యుడు
ద్విజ	బ్రాహ్మణుడు, పక్షి, పాము, పన్ను
ధనంజయుడు	అగ్ని, అర్జునుడు
ధాత్రి	దాది, భూమి
ధార	దారు, అంచు
నాగము	ఏనుగు, తగరము, పాము
పక్షము	పగ, ప్రక్క, తెరక్క, కొలకు
పతంగము	పక్షి, బాణము
పదము	పాదము, చిహ్నము, కారణము, భాగము
పయోధరము	మేఘము, స్తనము
పయస్సు	నీరు, పాలు
పర్వము	కణుపు, పండుగదినము
పాడి	న్యాయము, స్వభావము, పాలుకలిగియుంట
పాలు	వంతు, వశము, క్షీరము
పిండు	సముదాయము, సాటి, స్రవింపజేయుట
పుండరీకము	తెల్లతామర, గొడుగు
భంగము	అవమానము, కెరటము, విఘ్నము
భోగి	పాము, రాజు, మంగలి
మనువు	మంత్రము, విష్ణువు, ఒకరాజు
యతి	సన్యాసి, విశ్రమస్థానము
రచ్చ	రాజమార్గము, సభ, గోష్ఠి, కలకలము
రసము	పాదరసము, నవరసములలో నొకటి, రుచి
రేపు	నిన్న, ఉదయము, ఎల్లి,
వంశము	వెదురు, కులము

వర్ణము	రంగు, జాతి
వారము	రోజు, ఏడురోజులు, అడ్డు
వాహిని	నది, సేన
విగ్రహము	శరీరము, యుద్ధము, ప్రతిమ
విషము	నీరు, గరళాదులు
శిఖ	నెమిలి, బాణము, కొడి
శుచి	అగ్ని, శృంగారరసము, నిర్మలమైన
శ్రీ	లక్ష్మి, సంపద, వృద్ధి, శోభ, విషము
సంతానము	చిడ్డ, కులము, ఒక కల్పవృక్షము
సత్యము	ఒక గుణము, బలము, ప్రాణి
సారంగము	లేడి, ఒక పక్షి
సుధ	అమృతము, సున్నము
హేతి	ఆయుధము, అగ్నిశిఖ

వ్యుత్పత్యర్థములు

అంచతేజి	హంస గుఱ్ఱముగా కలవాడు – బ్రహ్మ
అండజము	గ్రుడ్డునుండి పుట్టునది – పక్షి
అంతకుడు	అంతమొందించువాడు – యముడు
అంతర్వాణి	శరీరమున శాస్త్రరూపసరస్వతి కలవాడు (విద్వాంసుడు)
అంబుధరము	నీటిని ధరించునది – మేఘము
అంబుజము	నీటినుండి పుట్టినది – పద్మము
అంబుజోదరుడు	పద్మ ముదరమందుకలవాడు – విష్ణువు
అంబుదము	నీటినిచ్చునది – మేఘము

అంబునిధి	నీటికి నిధి.— సముద్రము
అకృతాస్త్రుడు	నేర్పులేని అస్త్రములు కలవాడు
అక్షపాదుడు	పాదములందు నేత్రములుకలవాడు (గౌతముడు)
అగము(నగము)	నడువనట్టిది.— చెట్టుకొండ
అగ్గికంటి	కంటియం దగ్గికలవాడు – శివుడు
అఘమర్షణము	పాపముల శమింపజేయునది – ఋక్కు–లు
అచలము	చలింపనిది – కొండ
అచ్యుతుడు	నాశములేనివాడు – విష్ణువు
అజాతశత్రువు	పుట్టినశత్రువులు లేనివాడు – ధర్మరాజు
అద్రిజ	హిమవంతుని కూతురు – పార్వతి
అతిథి	తిథిలేకవచ్చువాడు – అతిథి
అనంగుడు	శరీరము లేనివాడు – మన్మథుడు
అనిమిషులు	రెప్పపాటు లేనివారు – దేవతలు
అనుజుడు	అనుసరించి పుట్టినవాడు – తమ్ముడు
అనేకపము	తొంభము – నోరు అను రెంటితో నీరు త్రాగునది (ఒకదానికంటె నెచ్చువానితో నీరు త్రావునది) – ఏనుగు
అపర్ణ	ఆకులను సహితము తినక తపముచేసినది – పార్వతి
అబల	అల్పబలము కలది – స్త్రీ
అబ్జము	నీటినుండి పుట్టినది – పద్మము
అబ్దము	నీటినిచ్చునది – మేఘము
అబ్ధి	నీటిని ధరించునది – సముద్రము

అర్క-జుడు	సూర్యపుత్రుడు – శని, యముడు
అష్టమూ-ర్తి	ఎనిమిదివిధములగు శరీరములు కలవాడు ఈశ్వరుడు
అహస్క-రుడు	పగటిని చేయువాడు – సూర్యుడు
ఆఖండలుడు	అంతట శత్రువుల ఖండించువాడు–ఇంద్రుడు
ఆత్మజుడు	తనవలన పుట్టినవాడు – కుమారుడు
ఆదిత్యులు	దితిపుత్రులు – దేవతలు
ఆపగ	ఉదకముచే పోవునది – నది
ఆశుగము	శీఘ్రముగ పోవునది – బాణము
ఇంద్రాణి	ఇంద్రుని భార్య – శచి
ఇరుబుట్టువు	రెండు జన్మలు కలవాడు – ద్విజుడు
ఉడుపతి	నక్షత్రాధిపతి – చంద్రుడు
ఉదధి	నీటిని ధరించునది – సముద్రము
ఉరగము	పుట్టచే ప్రాకునది – పాము
ఎలుకకొత్తు	ఎలుకనెక్కి-నవాడు – వినాయకుడు
ఔషధము	ఓషధులచేనగునది – మందు
కంజాతము	నీటినుండి పుట్టునది – పద్మము
కచ్ఛపము	నీళ్ళతో నీరుత్రావునది – తాబేలు
కపర్ది	జటాజూటముకలవాడు – శివుడు
కమఠము	నీటియం దుండునది – తాబేలు
కమలజుడు	పద్మమునుండి పుట్టినవాడు – బ్రహ్మ
కమలాక్షుడు	పద్మాక్షుడు – విష్ణువు
కమలాలయ	పద్మమం దుండునది – లక్ష్మి
కమలాసనుడు	కమలమం దుండువాడు – బ్రహ్మ

కమలాప్తుడు — కమలములకు చుట్టము – సూర్యుడు
కలహాశనుడు — కలహము తిండిగాగలవాడు – నారదుడు
కాంతారము — దాటశక్యముకానిది – అడవి
కాకోదరము — కాకిపొట్టవంటి పొట్టగలది – పాము
కాయజుడు — శరీరమునుండి పుట్టినవాడు – మన్మథుడు
కుముదబాంధవుడు, కువలయమిత్రుడు — కలువల చుట్టము – చంద్రుడు
కృతఘ్నుడు — చేసిన ఉపకారము మరచినవాడు
కృతజ్ఞుడు — చేసినఉపకారము తెలియువాడు
కృతాంతుడు — చేయబడినదాని నశింపచేయువాడు (యముడు)
క్షత్రియుడు — క్షతునుండి రక్షించువాడు – రాచవాడు
క్షపాకరుడు — రాత్రిం జేయువాడు – చంద్రుడు
క్ష్మాధరము — భూమిని ధరించునది – కొండ
ఖగము — ఆకాశమున ఎగురునది – పక్షి
గంధవహుడు — గంధమును వహించువాడు – వాయువు
గట్టుతాలుపు — నగధాతి – విష్ణువు
గాంగేయుడు — గంగాపుత్రుడు – భీష్ముడు
గాలి తిండి, గాలి మేపరి — గాలిని తినునది – పాము
గిరిజ — హిమవంతుని కూతురు – పార్వతి
గీర్వాణులు — వాక్కు అస్త్రముగా కలవారు – దేవతలు
గోమాయువు — గోవుల బెదరించునది – నక్క
గోవిందుడు — భూమిని (గోవులను) సంతోషపరచువాడు

చంద్రమౌళి	శిరసున చంద్రరేఖ కలవాడు – శివుడు
చిచ్చరకంటి	అగ్నిమయమైన భాలనేత్రము కలవాడు (శివుడు)
చిలుకరౌతు	చిలుక వాహనముగా గలవాడు–మన్మథుడు
చిలువపానుపు	శేషశాయి – విష్ణువు
చిలువదాల్పు	పాములు ధరించువాడు – శివుడు
చీకటికొంగ	చీకటికి శత్రువు – సూర్యుడు
జలజము	నీటినుండి పుట్టినది – పద్మము
జలదము	నీటి నిచ్చునది – మేఘము
జలధి, జలనిధి	జలములకుండు చోటు, నీటికి నిధి } సముద్రము
జాహ్నవి	జహ్నుమహర్షి కూతురు – గంగ
జిహ్మగము	కుటిలముగా పోవునది
తనుత్రాణము	శరీరమును రక్షించునది – కవచము
తురగము	శీఘ్రముగ పోవునది – గుఱ్ఱము
తెఱగంటు	తెప్పపాటులేని కన్నులవారు–దేవతలు
తోయజము	నీటినుండి పుట్టినది – పద్మము
దండధరుడు	దండము ధరించువాడు (యముడు)
దర్వీకరము	తెడ్డువంటి పడగగలది – పాము
దామోదరుడు	తులసిమాల ఉదరమందుకలవాడు–విష్ణువు
దివిజులు	స్వర్గమున పుట్టినవారు – దేవతలు
దివౌకసుడు	స్వర్గనివాసి – దేవుడు
దుర్గము	చొరశక్యము కానిది – కోట
దైతేయులు	దితిపుత్త్రులు – రాక్షసులు

రాత్రించేయువాడు – చంద్రుడు
ఆకాశమునకు మణివంటివాడు–సూర్యుడు
రెండుజన్మలు కలవాడు – బ్రాహ్మణుడు
ఉత్తర కురుభూముల జయించి ధనము
తెచ్చినవాడు – అర్జునుడు
భూమిని ధరించునది – కొండ
నీటిని ధరించునది – మేఘము
కొండను ధరించినవాడు (విష్ణువు)
కొండలకు శత్రువు (ఇంద్రుడు)
కొండయందు వసించునవి (పక్షులు)
నీరు నివాసముగా కలవాడు–విష్ణువు
రాత్రి తిరుగువాడు – రాక్షసుడు
అంబుధి – సముద్రము
వెడల్పైన మోముకలది – సింహము
నీరధి – సముద్రము
మాంసము తినువాడు – రాక్షసుడు
ప్రాములం దినునది – నెమిలి
వేళ్ళతో నీరు త్రాగునది – చెట్టు
నీరు ఒడ్డుగా కలది – సముద్రము
'పుత్' అను నరకమునుండి రక్షించువాడు
(కుమారుడు)
గృహమును ధరించునది – ఇల్లాలు
భగీరథునిచే కొనిరాబడినది – గంగ

భుజంగము	కుటిలముగా నడచునది – పాము
భూజాని	భూమిని భార్యగా కలవాడు – రాజు
భూధరము	భూమిని ధరించునది – కొండ
భూసురుడు	భూదేవత – బ్రాహ్మణుడు
మధుపము	తేనెను త్రాగునది – తుమ్మెద
మర్త్యుడు	మరణించువాడు – మనుజుడు
మలయజము	మలయపర్వతముపై పుట్టునది – మంచి
ముకుందుడు	ముక్తి నిచ్చువాడు – విష్ణువు [గంధము
రత్నాకరము	రత్నములకు నివాసము – సముద్రము
రాజన్వంతము	మంచి రాజుగల దేశము
వరారోహ	పెద్ద పిఱుదులుకలది – స్త్రీ
వలిమల	చల్లనికొండ – హిమవంతము
వసుంధర	ధనాదికమును ధరించునది – భూమి
వాహిని	ప్రవహించునది – నది
విషధరము	విషమును ధరించునది – మేఘము పాము
వ్యోమకేశుడు	ఆకాశమున నిండిన జుత్తుగలవాడు – శివుడు
శ్రాద్ధము	శ్రద్ధచే నీయబడునది
సర్వంసహ	సమస్తమును సహించునది – భూమి
సవ్యసాచి	ఎడమచేతితోకూడ బాణము నెరుచు వాడు [అర్జునుడు
హర్యక్షము	పచ్చని కన్నులుగలది – సింహము
హిమాంశువు	చల్లని కిరణములుకలవాడు – చంద్రుడు
హుతభుక్	హోమద్రవ్యమును తినువాడు – అగ్ని
హైమవతి	హిమవంతుని కూతురు – పార్వతి.